# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 25 అక్టోబరు, 2025 | పేజీలు : 08


## వచ్చే ఐదేళ్లు కూడా రేవంత్‌రెడ్డి సిఎంగా కొనసాగాలి




# కల్తీ గుడుంబా తయారీపై కట్టడేది..?



**గ్రామాల్లో జోరుగా అమ్మకాలు**
**చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు**



**గ్రామాల్లో జోరుగా అమ్మకాలు...**

**ప్రజాపక్షం/ములుగు:**ములుగు జిల్లా పరిధిలోని వివిధ గ్రామాల్లో కల్తీ సారా కోరలు చాపుతుంది. గ్రామాల్లో సారా అమ్మకాలు జోరుగా సాగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. బండారుపల్లి గ్రామంలో కల్తీ మద్యం తాగి జనవరి నుండి ఇప్పటి వరకు 25 మంది యువకులే మృతి చెంది వారి కుటుంబాలు వీధిన పడ్డాయి. అయినప్పటికి అధికారులు పట్టించుకోకపోవడం వల్లనే ఈ సంఘటనలు జరుగుతున్నాయని గ్రామస్తులు అంటున్నారు. కల్తీ సారా చక్కరతో బ్యాటరీ ఫౌడర్‌తో కల్తీ సారా తయారు చేసి గ్రామాల్లో అమ్మకాలు సాగిస్తున్నారని, ఈ సారాకు యువత బానిసై మరణిస్తుండడంతో వారి కుటుంబ సభ్యులు పడుతున్నాయి. ఎక్సైజ్ అధికారులు మాత్రం ఇటు వైపు కన్నెత్తి చూడకుండా గ్రామాల్లో బెల్టుషాపుల నుండి మామూళ్లు మాత్రం సమయానికి వసూలు చేసుకుంటు సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా కల్తీ సారా తయారు చేస్తున్న కేంద్రాలపై దాడులు చేసి కల్తీ సారాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ములుగు జిల్లా పరిధిలోని పలు గ్రామాల్లో గుడుంబా తయారీ, అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని ప్రజలు అనుకుంటున్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గుడుంబా తయారు చేసి గ్రామాలలో అమ్ముతున్న వారిని గుర్తించి ఇక నుండి గుడుంబా తయారు చేయకూడదని చేస్తే కఠిన చర్యలు అని తెలంగాణ ప్రభుత్వం హెచ్చరిచి గుడుంబా పెట్టిన వారికి బ్యాంకులలో రుణాలు ఇప్పించింది. అయినప్పటికి రుణాలు తీసుకున్న వారు కూడా మరల కల్తీ సారా తయారు చేస్తూ గ్రామాల్లో అమ్ముతున్నారని కొందరు అంటున్నారు. ఈ విషయం ఎక్సైజ్ అధికారులకు తెలిసినప్పటికి మామూళ్ల మత్తులో ఉంటున్నారని ప్రజలు అంటున్నారు. గుడుంబా తయారు చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు అంటున్నారు.

## రైతులు దళారుల చేతుల్లో మోసపోవద్దు

**క్వింటాల్ పత్తికి మద్దతు ధర రూ 8,110**
**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**




# పరీక్షలపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలి

కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్

**ప్రజాపక్షం / జనగామ:** విద్యార్థులు పరీక్షలపై ప్రత్యేక పోకస్ పెట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ తెలిపారు. శుక్రవారం ఆయన జనగామ మండలం పెంబర్తి గ్రామంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బిసి బాలుర గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. స్టాఫ్‌రూంకు వెళ్లి టీచర్ల అటెండన్స్ రిజిస్టర్ పరశీలించారు. పాఠశాల పరిసరాలను చూసి ఎప్పటికి అప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం పదవ తరగతి క్లాస్ రూంకు వెళ్లి విద్యార్థులతో పలు అంశాలపై మాట్లాడారు. సిలబస్ ఎంత వరకు పూర్తి చేశారు..ఎలా ప్రిపేర్ అవుతున్నారు..రోజుకు ఎన్ని గంటలు కష్టపడుతున్నారు, స్టడి అవర్‌లో ఏం చదువుతున్నారు మోనూ ప్రకారం భోజనం పెడుతున్నారా..తదితర విషయాలను అడిగి తెలుసుకన్నారు. అనంతరం కలెక్టర్ మాట్టాడుతూ పదవ తరగతి పరీక్షలకు ప్రత్యేక కార్యాచరణ పెట్టుకొని ఇప్పటి నుండే ప్రిపేర్ కావాలని ఒక్క రోజు సమయం వృదా కాకుండా చదవాలన్నారు. ఏ టైంలో చేసేది అదే టైంలో చేయాలని, సమయానికి తిని తొందరగా పడుకొని పొద్దున్నే లేవాలన్నారు. కఠినంగా ఉన్న సబ్జెక్ట్‌లను ఒకటికి రెండు సార్లు రివిజన్ చేసుకొని స్టడీ హావర్‌టైంలో వీక్ ఉన్న సబ్జెక్ట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎస్‌ఎ 1 పరీక్షలో ఏ విద్యార్థికి ఏఏ సబ్జెక్ట్‌లో ఎన్ని మార్కులు వచ్చాయో అన్ని రిపోర్టులను పరిశీలించారు. ఇక్కడ స్కూల్‌లో విద్యా బాగుందని, వేనే ప్రాంతాల నుండి వచ్చి మీ తల్లిదండ్రులు ఇక్కడ చేర్పించినందున బాగా చదువుకోని వారి నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు. ఉపాధ్యాయులు సైతం పదవ తరగతి విద్యార్థులపై దృష్టి పెట్టాలన్నారు. ఏ సబ్జెక్ట్‌లో ఏ విద్యార్థి వీక్‌గా ఉన్నారో ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. అవసరం ఉన్న విద్యార్థులకు పలు మార్లు రివిజన్ చేస్తూ వారు ఆయా సబ్జెక్ట్‌లలో రాణించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఐటి వరంగల్‌లో ఘనంగా టెక్నోజియన్ -2025 ప్రారంభం

**నవోన్నతికి, ఇంజనీరింగ్ విశిష్టతకు వేదికగా టెక్నోజియన్**



# ఎన్ఐటి వరంగల్‌లో ఘనంగా టెక్నోజియన్ - 2025 ప్రారంభం

**ప్రజాపక్షం/కాజీపేట :** జాతీయ సాంకేతిక సంస్థ వరంగల్ వార్షిక సాంకేతిక మహోత్సవం టెక్నోజియన్– 2025 శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ప్రారంభ కార్యక్రమం అధికారిక టెక్నోజియన్ 2025 వీడియోతో ప్రారంభమై, గత ఎడిషన్‌ల ముఖ్య ఘట్టాలు, ఈ ఏడాది ప్రధాన కార్యక్రమాల అవలోకనం ప్రదర్శించారు.ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ఎన్ఐటి వరంగల్ పూర్వ విద్యార్థిని (సివిల్ ఇంజనీరింగ్ విభాగం నుండి ఎం.టెక్ జియోటెక్నికల్ ఇంజనీరింగ్),భారతీయ విజ్ఞాన సంస్థ బెంగళూరు ప్రొఫెసర్ జి. మాధవీలత, సాంకేతిక ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు. వెంకన్న తన ప్రసంగంలో టెక్నోజియన్ ఉద్దేశ్యాన్ని వివరించారు. సృజనాత్మకత, సహకారం, సాంకేతిక ప్రతిభను పెంపొందించడం, ఆయన ప్రాజెక్ట్ ఎక్స్పో, ఉమెన్ ఇన్ టెక్ ఫోరం, జాతీయ స్థాయి బ్లేజ్ గేమింగ్ అండ్ కోడింగ్ మారథాన్ వంటి ముఖ్య కార్యక్రమాలను హైలైట్ చేశారు.డీన్ (స్టూడెంట్ వెల్ఫేర్) డాక్టర్. కె. కిరణ్ కుమార్ ముఖ్య అతిథిని హృదయపూర్వకంగా ఆహ్వానించి, విద్యార్థులు మరియు అధ్యాపకుల కృషిని ప్రశంసించారు. 2001లో ప్రారంభమైన టెక్నోజియన్ ప్రస్తుతం దేశంలోని అగ్రగామి విద్యార్థి ఆధారిత సాంకేతిక ఉత్సవాల్లో ఒకటిగా ఎదిగింది. ఈ ఏడాది దాదాపు 7000 మంది విద్యార్థులు వివిధ విద్యాసంస్థల నుండి పాల్గొనడం దీని జాతీయ స్థాయి ప్రభావాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఎస్ఏసీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు తమ నాయకత్వానికి ప్రత్యేకంగా ప్రశంసలు అందుకున్నారు. డీన్ (ఫ్యాకల్టీ వెల్ఫేర్) ప్రొఫెసర్ పి. రాధా కృష్ణ టెక్నో



జియన్ బృందం చూపిన నిబద్ధత, ప్రొఫెషనలిజాన్ని అభినందించారు.ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ సుబుధి వ్యక్తిగతంగా హాజరుకాలేకపోయినప్పటికీ, వర్చువల్‌గా పాల్గొని విద్యార్థులు, అధ్యాపకులను అభినందించారు. టెక్నోజియన్ ద్వారా సృజనాత్మకత, నాయకత్వం, నిజజీవిత ఇంజనీరింగ్ ప్రతిభను ప్రోత్సహిస్తున్నందుకు ప్రశంసలు తెలిపారికార్డు స్థాయి హాజరు, ఉత్కంఠభరిత సాంకేతిక పోటీలు నిలిచాయి.

**విజయవంతంగా ముగిసిన మొదటి రోజు**

దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద సాంకేతిక ఉత్సవమైన టెక్నోజియన్ 2025 మొదటి రోజు విజయవంతంగా ముగియడంతో నిట్ వరంగల్ క్యాంపస్ ఉత్సాహం, ఆవిష్కరణలతో కదిలిపోయింది. సుమారు 7,000 మంది విద్యార్థులు పాల్గొనగా, మొత్తం 1,614 పోటీ రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. సుమారు రూ. 2 లక్షల ప్రైజ్ పూల్‌తో నిర్వహించిన ఈ పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా జరిగాయి.రెండు రోజుల ఈ సాంకేతిక మహోత్సవం ముఖ్య అతిథి ప్రొఫెసర్ జి. మాధవి లత సాన్నిధ్యంతో ప్రారంభమైంది. ఆమె నిట్ వారంగల్ సివిల్ ఇంజినీరింగ్ విభాగం నుండి జియోటెక్నికల్ ఇంజినీరింగ్‌లో ఎం.టెక్ చేసిన మాజీ విద్యార్థిని, ప్రస్తుతం ఐఐఎస్‌సి బెంగళూరులో ప్రొఫెసర్‌గా ఉన్నారు. ఆమె ప్రసంగం విద్యార్థుల సాంకేతిక ఆవిష్కరణల ఉత్సాహాన్ని వాస్తవ ప్రపంచ ఇంజినీరింగ్ ఉన్నతతతో అనుసంధానించింది.తన 17 సంవత్సరాల అనుభవాన్ని పంచుకుంటూ, ప్రొఫెసర్ మాధవి లత చెనాబ్ నది పై నిర్మించబడిన ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన రూపకల్పన, ప్రణాళిక మరియు నిర్మాణంలో ఎదురైన సవాళ్లను వివరించారు. ఇది భారతదేశం యొక్క ఆధునిక ఇంజినీరింగ్ చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మక విజయాలలో ఒకటిగా నిలిచిందని ఆమె పేర్కొన్నారు.మొదటి రోజు నిట్ వరంగల్ సాంకేతిక క్లబ్బులు నిర్వహించిన పలు సవాళ్లతో కూడిన ఈవెంట్లు విద్యార్థుల ప్రాయోగిక నైపుణ్యాలను, విశ్లేషణాత్మక ఆలోచనను ప్రతిబింబించాయి.

**ఇంజినీరింగ్ ప్రతిభకు తార్కాణం**

ఈ ఏడాది టెక్నోజియన్ 2025లో ప్రధాన విద్యార్థి క్లబ్బులు నిర్వహించిన 23 ఈవెంట్లు,విభాగాల సమాజాలు (సొసైటీలు) నిర్వహించిన 31 ఈవెంట్లు జరిగాయి. పోటీలతో పాటు, పలు వర్క్‌షాపులు, నిపుణుల ప్రసంగాలు, కొత్తగా ప్రవేశపెట్టిన ఈవెంట్లు విద్యార్థులకు సరికొత్త సాంకేతిక దృక్పథాన్ని అందించాయి.ప్రధాన ఆకర్షణలుగా వాహన ప్రదర్శనలో నిట్ విద్యార్థులు స్వయంగా డిజైన్ చేసి తయారు చేసిన రెండు వాహనాలు,ఒక క్వాడ్ బైక్, మరొకటి ఎఫ్1 శైలిలో రేసింగ్ కారు ప్రదర్శించబడ్డాయి, ఇది విద్యార్థుల సృజనాత్మకత, ఇంజినీరింగ్ ప్రతిభను ప్రతిబింబించింది.

## రైతులు దళారుల చేతుల్లో మోసపోవద్దు

**ప్రజాపక్షం/చిట్యాల:**రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటను రైతులు తొందరపడి దళారులకు పత్తి అమ్మి మోసపోవద్దని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ పత్తి రైతు సూచనలను తెలిపే గోడ పోస్టర్లను ఆవిష్కరించి రైతులకు పలు సూచనలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రమంతా ఈ నెల చివరి వారంలో పత్తి కొనుగోలు ప్రారంభమవుతున్న దృష్ట్యా పత్తి రైతులు పత్తిని అమ్ముకోవడానికి సెంటర్లుకు వెళ్లే ముందుగానే కపాస్ కిసాన్ అప్లికేషన్ని డౌన్లోడ్ చేసుకుని, స్లాట్ బుక్ చేసుకొని పత్తిని ఇష్టమైన మిల్లుకు విక్రయించడానికి సౌలభ్యంగా ఉందన్నారు. రైతులందరూ ముందుగానే ఆధార్ కార్డును కావలసిన బ్యాంకుకు లింకు చేసుకోవాలన్నారు. దళారులకు పత్తిని రైతులు ఎట్టి పరిస్థితిలో అమ్మ రాదని తెలిపారు.పత్తికి మద్దతు ధర 2025–26 ఆర్థిక సంవత్సరంలో ఒక్క క్వింటాల్ కు ధర రూ.8110 నిర్ణయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.చిట్యాల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి, భూపాలపల్లి మార్కెట్ కమిటీ సెక్రటరీ మహమ్మద్ లా షరీఫ్, కామిడీ రత్నాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, చిట్యాలటౌన్‌అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు ప్రజల సురక్షిత జీవనానికి

# అంకితభావంతో పనిచేస్తారు





గూడూరు పోలీస్ స్టేషన్లో పోలీస్ ఓపెన్ హౌస్ కార్యక్రమంలో సిఐ సూర్యప్రకాశ్ ఎస్ఐ గిరిధర్ రెడ్డి

**ప్రజాపక్షం/గూడూరు:** పోలీసులు ప్రజల సురక్షిత జీవనానికి అంకితభావంతో పనిచేస్తారని గూడూరు సిఐ సూర్యప్రకాశ్ ఎస్సై గిరిధర్ రెడ్డి అన్నారు.మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో శుక్రవారం పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ ఓపెన్ హౌస్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈకార్యక్రమంలో స్థానిక విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గోనగా ఈకార్యక్రమం ఉద్దేశాన్ని సిఐ చెబుతూ పోలీస్ విభాగం మరియు ప్రజల మధ్య ముఖ్యంగా విద్యార్థుల మధ్య అవగాహన మరియు విశ్వాసాన్ని పెంపోందించడమే ఈకార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు.పోలీస్ స్టేషన్‌లో జరిగే విధులు గురించి విద్యార్థులకు చెప్పడం జరిగింది.సమాజంలో శాంతి భద్రతలను కాపాడటమే మాత్రం కాకుండా ప్రతి పౌరుడు చట్టాన్ని గౌరవించేలా బాధ్యత ప్రవర్తించేలా ప్రేరణ ఇవ్వడం మా బాధ్యత అని ప్రస్తుతం యువత ఎదుర్కోంటున్న ప్రధాన సమస్యలు డ్రాగ్స్ వ్యసనం సైబర్ నేరాలు ట్రాఫిక్ నియమాల పట్ల నిర్లక్ష్యం ఈఅంశాల్లో జాగ్రత్తగా ఉండాలని వారు అన్నారు.ఎవరైనా అనుమానాస్పద కార్యకలాపాలకు పాల్పడితే ఎవరైనా ఈవిషయంలో గమనిస్తే వెంటనే పోలీసులకు 1100 ద్వారా సమాచారం ఇవ్వాలని మీరు నేటి విద్యార్థులు రేపటి బాధ్యత గల పౌరులు మీరు సమాజం కోసం దేశం కోసం మంచి పనులు చేయాలని కోరారు. పోలీస్ ఓపెన్ హౌస్ కార్యక్రమం పోలిసు ప్రజల మధ్య దూరాన్ని తగ్గించి పరస్పర విశ్వాసాన్ని బలపర్తుస్తాయని అన్నారు. ఈకార్యక్రమంలో పోలీసులు పాల్గోన్నారు.

# వచ్చే ఐదేళ్లు కూడా రేవంత్‌రెడ్డి సిఎంగా కొనసాగాలి

### స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రజాపక్షం/స్టేషన్ ఘన్‌పూర్:** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంతో పాటు సామాజిక న్యాయానికి సీఎం రేవంత్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘన్‌పూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ హ్యామ్ రోడ్ల అభివృద్ధికి మొదటి విడతలోనే రూ. 310 కోట్లు మంజూరుచేసిన సీఎం రేవంత్‌రెడ్డికి నియోజకవర్గ తరపున కృతజ్ఞతలు తెలుపుతూ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. రానున్న రెండేళ్లలో అభివృద్ధి పనులను పూర్తి చేసి స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ రూపు రేఖలు మార్చనున్నట్లు తెలిపారు. నా ఆలోచన ఎల్లపుడూ నియోజకవర్గ అభివృద్ధి పైననే ఉంటుందన్నారు. నా ఆలోచనలకు సీఎం రేవంత్‌రెడ్డి సహకారం తొడవటం వల్లే నియోజకవర్గ అభివృద్ధికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు సాధ్యమవుతుందన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన రెండు ఏళ్లలోనే రూ. 1388 కోట్లు మంజూరయ్యాయని, ఇది సాధారణ విషయం కాదన్నారు. ఉమ్మడి జిల్లాలోనే ఇంత మొత్తం నిధులు ఏ నియోజకవర్గానికి మంజూరు కాలేదన్నారు. వచ్చే రెండేళ్లలో అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని, ఇందుకు నియోజకవర్గ ప్రజల భాగస్వామ్యం, సహకారం అవసరమని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్ పర్సన్ లావణ్య, చిలుపూరు దేవస్థానం ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు శిరీష్‌రెడ్డి, గ్రంథాలయ ఛైర్మన్ రాంబాబు, రాపోలు మధుసూదన్‌రెడ్డి, బూర్ల శంకర్, మనోజ్‌రెడ్డి, తీగల కరుణాకర్, మంచాల ఎల్లయ్య, ప్రభాకర్, ఎండీ యాకూబ్‌పాషా, ఐలయ్య, వెంకటయ్య, గడ్డమీద సురేష్‌లతోపాటు నియోజకవర్గ నాయకులు, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కీచక ఉపాధ్యాయున్ని శిక్షించాలి

### తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకుడు రవి పటేల్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**బిట్స్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సెల్ ఫోన్ లో అసభ్యకర మెసేజ్ లు పంపి మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న కీచక పి ఈ టి టీచర్ ను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు రవి పటేల్ డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని బిట్స్ బాలాజీ ఇంటిగ్రేటెడ్ స్కూల్ వద్ద తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకుల ధర్నా నిర్వహించి పాఠశాల ముట్టడి ను ముట్ట డించారు. రవి పటేల్ మాట్లాడుతూ, బిట్స్ బాలాజీ పాఠశాలలో ఆడపిల్లలపై జరుగుతున్న అకృత్యాలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోషల్ మాధ్యమాల ద్వారా అసభ్యకర మెసేజ్ లు చేస్తూ ఆడపిల్లల ను మానసిక వేదకు గురి చేస్తున్న ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఆడపిల్లలకు పాఠశాల దశలో కూడా రక్షణ లేకుండా పోతుంది యాజమాన్యం వ్యవహరిస్తూ పిల్లలపై చెడు ప్రభావం కలిగే విధంగా ప్రవర్తిస్తున్నారని, ఇంతకుముందు తెలంగాణ రాజ్యాధికార పార్టీ రవి పటేల్ బిట్స్ బాలాజీ స్కూల్ వ్యవహారంలో పలుమార్లు జిల్లా విద్యాధికారికి అనేక వినతులు బిట్స్ పాఠశాల మీద ఇవ్వడం జరిగిందన్నారు. పాఠశాలను సందర్శించి అక్కడ జరుగుతున్నటువంటి వాటిపైన చర్యలు తీసుకోకుండా అధికారులు నిర్లక్ష్యంగా ఉంటున్నారని అన్నారు. పోలీసులు నాయకులను అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ శ్రీనివాస్ రాంబాబు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌస్



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్నినిర్వహించారు.ఈ సందర్భంగా జిలా ్లపరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోలీస్‌స్టేషన్‌లో రోజువారీ విధులపై అవగాహన కల్పిస్తూ పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ,రెసిప్షన్,స్టేషన్ రైటర్,తో పాటు వివిధ రికార్డులు,డైల్ 100,సైబర్ నేరాలు జరిగినప్పుడు సంప్రదించాల్సిన 1930 నంబర్ పై అవగాహన కల్పించారు.ఎస్సై 2 సాయి శశాంక్,పోలీసు సిబ్బంది,ఉపాధ్యాయుడు మద్క మధు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



**ప్రజాపక్షం/మహాదేవపూర్:**మహాదేవపూర్ ఉమ్మడి మండలంలోని ఎల్కేశ్వరం,పంకెన గ్రామపంచాయితీ పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ,సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా పలు సూచనలు చేస్తూ ఇంటి నిర్మాణాలు ప్రారంభించని వారు త్వరగా ప్రారంభించి నెలాఖరులోగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం లెంకలగడ్డ లో ప్రభుత్వ పాఠవాలను సందర్శించి సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మహాదేవపూర్, పలిమెల ఎంపిడిఓలు రవీంద్రనాథ్, ప్రకాష్ రెడ్డి,పంచాయితీ కార్యదర్శులు గాయిత్రి శ్రీధర్,ఫీల్డ్ అసిస్టెంట్ దతితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మ గౌరవాన్ని కాపాడండి

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మ గౌరవాన్ని కాపాడండి అని, ముఖ్యమంత్రి తక్షణమే ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ బకాయిలు వెంటనే చెల్లించాలని మహబూబాబాద్ నియోజకవర్గ శాసనస భ్యులు శ్రీ డాక్టర్ మురళి నాయక్‌ను రిటైర్డ్ ఎంప్లా యిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (రేవా) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ, ప్రధాన కార్యదర్శి గుగులోత్ కిషన్ నాయక్, గౌరవాధ్యక్షులు సోమ గోవర్ధన్ కలిసి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 24 మార్చి నుండి ఇప్పటివరకు ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు ఉపాధ్యాయు లకు ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రయోజనాలు అంద లేదని ,లీవ్ ఎన్ కాష్మెంట్, కమ్యూటేషన్, గ్రాట్యూటీ, మొదలగు ఎలాంటి ప్రయోజనాలు అందకపోవడంతో మానసిక్షోభకు గురి అవుతున్నామని అన్నారు. పిల్లల పెళ్లిలకు, చదువులకు, ఇల్లు కట్టుకున్న అప్పులు ,బ్యాంకు ఈఎంఐ లు చెల్లించలేక కొంత మంది తీవ్ర మనోవేదనతో అసువులు బాషారు ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ రిటైర్మెంట్ ప్రయోజనాలు అందక 27 మంది చనిపోయారు. ప్రభుత్వం నెలకు కనీసం 15,000 కోట్ల నుండి 20 వేల కోట్ల వరకు అప్పులు తీసుకొచ్చి. అభివృద్ధి పేరుతో ఖర్చు చేస్తున్నది. ఉద్యో గులు 35, 40 సంవత్సరాల ప్రభుత్వానికి సేవ చేస్తే మాకు ఇచ్చే బహుమతి ఆత్మహత్యలు, ఏ ప్రభుత్వం అయినా ఉద్యోగుల క్షేమాన్ని మర్చిపోతే ప్రభుత్వానికి భవిష్యత్తులో ఏం జరుగుతుందో వేచి చూడాల్సి ఉంటుందని, మా మనోవేదన అర్థం చేసుకొని ప్రభు త్వంపై ఒత్తిడి తీసుకువచ్చి రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ బకాయిలు ఇప్పించాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బకాయిల సాధన కమిటీ రేవా ఉద్యమ కార్యాచరణలో భాగంగా గురువారం పాలకపక్షం ప్రజా ప్రతినిధి అయినా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ను కలిసి మాకు రావాల్సిన రిటైర్డ్ ఉద్యోగుల (బెనిఫిట్స్) ప్రయోజనాలు జిపిఎఫ్, లీవ్ ఎన్కాష్మెంట్, కమ్యూటేషన్, గ్రాట్యుటీ ,పి ఆర్ సి ఏరియర్స్ తదితర బకాయిలు ఇప్పించి, ఎవరిమీద ఆధారపడకుండా జీవించేలా మా ఆత్మగౌరాన్ని కాపా డాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్ర మంలో అమ్మటి రవీందర్, చంద్రమౌళి, యోగేశ్వర రావు, నాగయ్య, రామయ్య, యాదగిరి, ఉమాదేవి, పద్మావతి, నిరంజన్ రెడ్డి, ఇమామ్, విజయకుమార్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు




## రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా పేరు నిలబెట్టాలి



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** బాస్కెట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు మహబూబాబాద్ జిల్లా పేరు నిలబెట్టాలని బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరి ముల్లంగి ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఎస్ జీఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అండర్14, అండర్17 బాలబాలికల సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ బాస్కెట్‌బాల్ క్రీడకు పుట్టి నిల్లని ఎంతో మంది క్రీడాకారులు ఈ ప్రాంతం నుంచి జాతీయ స్థాయికి ఎదిగారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ సెక్రటరి గండి సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపిపి ఎల్లి మల్లయ్య, బాస్కెట్ బాల్ కోచ్ వెలిశాల కుమారస్వామి, ఫిజికల్ డైరెక్టర్లు పిల్లి కాశీనాథ్, పిల్లి కమలకిషోర్, మాదవపెద్ది శశివర్ధన్‌రెడ్డి, ములుగు సెక్రటరి వేణు, అసోసియేషన్ బాధ్యులు చంద్రన్న, మొగిలి ప్రసాద్‌రెడ్డి, వంగ రవి,రిటైర్డ్ పిడి పద్మావతి, సునీత, అనిల్, సురేష్, మోహన్, సునీల్, సందీప్, లలిత తదిదరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన రవీందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/ఐచ్చన్నపేట:**మండలంలోని నక్కవానిగూడెం గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొయ్యడ శ్రీనివాస్ తండ్రి బాలరాజు ఇటీ వల మృతిచెందగా మాజీ మార్కెట్ చైర్మన్ మానపేట రవీందర్‌రెడ్డి శుక్రవారం పరామ ర్శించి మనోధైర్యం చెప్పి క్వింటాల్ బియ్యాన్ని బాధిత కుటుంబానికి అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బాధిత కుటుంబాలకు తనవంతుగా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి శ్రీనివాస్, గుర్రపు బాలరాజు, కామెడీ అమృతరెడ్డి, అరుకల శ్రీనివాస్, గుండెని శ్రీనివాస్, ఎలగందుల బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బిజెపి జోరు ప్రచారం

**ప్రజాపక్షం/ములుగు:**జూబ్లీహిల్స్‌ఉప ఎన్ని కలలో భాగంగా మాజీ రాజ్యసభ సభ్యులు, జాతీయ కార్యవర్గ సభ్యులు ఎర్రగడ్డ డివిజన్ ఇన్‌చార్జి గరికపాటి మోహన్‌రావు, బిజెపి అభ్యర్థి లంకాల దీపక్‌రెడ్డి గడప గడపకు జోరుగా శుక్రవారం ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేం ద్రమోడి పథకాలను ఎర్రగడ్డ ప్రజలకు వివ రిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలి పించాలని ప్రచారం చేశారు. ఈ సంద ర్భంగా ఎస్‌టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కొత్త సురేందర్ మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుస్తుం దని అన్నారు. గతంలో టిఆర్‌ఎస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్‌కు తట్టెడు మట్టి పోసి అభివృద్ధి చేసే పని కూడా చేయలేదని, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలకు ఏమని చెప్పి ప్రచారం చేయాలో అయోమయం పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని అన్నారు. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో లేకపోయిన కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్రానికి ఏ రోజు కూడా లోటు లేకుండా చూసిందని తెలిపారు. గడిచిన పది సంవత్స రాలలో 10లక్షల కోట్ల రూపాయలుఇచ్చిన ఘనత కేంద్రంలోఉప ఎన్నికలలో బిజెపి పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజ లను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో బిజెపి ఎస్‌టి మోర్చా నాయకులు, బిజెపి నాయకులు, పదాధికారులు, తదిత రులు పాల్గొన్నారు.

## మెడికల్ సీటు సాధించిన విద్యార్థులకు ఆర్థిక చేయూత

**ప్రజాపక్షం/తొర్రూరు :** కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయంలో మెడికల్ సీటు సాధించిన ముగ్గురు విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామనర్సయ్య ఆధ్వర్యంలో ఆర్థిక సహా యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామన ర్సయ్య మాట్లాడుతూ తొర్రూరు మండలానికి చెందిన ధర్మారపు లోకేశ్, పి.సంజయ్, పెద్దవంగర మండలం పోచారం గ్రామానికి చెందిన పోగు ప్రణీతలకు ఒక్కొక్కరికి రూ.20వేలు, ఆప్రాన్స్, స్టెతస్కోప్‌లకు రూ.పదివేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పీడీజీలు డాక్టర్ కె.రాజేందర్‌రెడ్డి, తమ్మెర లక్ష్మి నర్సింహారావు, జీఎంటీ కో ఆర్డినేటర్ తుమ్మేటి వెంకటరెడ్డి, డాక్టర్ పి.కిరణ్‌కుమార్, రేగూరి వెంకన్న, దామెర సరేష్, చిదిరాల నవీన్, డాక్టర్ యాదగిరిరెడ్డి, వెంకటేశ్వర్లు, ముడుపు రవీందర్‌రెడ్డి, వజి నపల్లి శ్రీనివాస్, బోనగిరి శంకర్, దేవేందర్‌రెడ్డి, రమేశ్, ప్రభాకర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## బోనస్ ఇస్తానని చెప్పి ముఖం చాటేసిన ప్రభుత్వం

### రైతులను మోసం చేస్తున్న రేవంత్ సర్కార్

**ప్రజాపక్షం/గూడూరు:** రైతులకు క్వింటాకు 500 రూపా యలు బోనస్ అదనంగా ఇస్తానని చెప్పి రేవంత్ సర్కార్ రైతులను మోసం చేసిందని ఎం సిపిఐ జిల్లా కార్యదర్శి పానుగంటి నర్సయ్య ఆరోపించారు.శుక్రవారం మహబూ బాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో ఎంసిపిఐ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నికి బానోత్ లాలు అధ్యక్షతన జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్యఅతి థిగా హాజరైన నర్సయ్య మాట్లాడుతూ యాసంగి ధాన్యము సేకరించే ముందు రైతులకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అదనంగా ఇస్తామని చెప్పిటికి నాలుగు నెలలు కావస్తున్న బోనస్ ఇవ్వలేదని తిరిగి వానా కాలం పంటలకు కూడా ఇస్తామని చెప్పడంలో రైతులను మోసగించడమే అవుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సైతం ప్రకటించిన మొక్కజొన్న పత్తిని మద్దతు ధరకు కొంటామని చెప్పి ఇంతవరకు కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోగా అధిక వర్షాలకు పంటలు దెబ్బ తిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.నష్టపోయిన రైతులకు నష్టపోయి వచ్చిన కాస్త దిగుబడి ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకోవాల్సిన వస్తుం దని ఆయన అన్నారు.రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని ప్రభుత్వం వెంటనే మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కలెక్టర్ దృష్టి పెట్టి కోనుగోలు కేంద్రాలను ఏర్పాటు చయాలని వారు డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో చదవాల నర్సయ్య ఉదయగిరి మల్లయ్య బానోత్ యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.




## యుబిఐ సేవలు విస్తరింపజేయాలి

**ప్రజాపక్షం/జనగామ:** జిల్లాలో యూనియన్ బ్యాంక్ (యుబిఐ) సేవలు విస్తరింపజేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ బ్యాంక్ సిబ్బందికి ఆదేశించారు. శుక్ర వారం ఐడిఓసి కలెక్టరేట్ భవనం పక్కన యూనియన్ బ్యాంక్ సేవల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ వద్ద యూనియన్ బ్యాంక్ సేవలు ప్రారంభించడం అభినందనీయమన్నారు. బ్యాంక్ సేవలు ప్రజలందరికి అందుబాటులో ఉండాలని, మారుమూల ప్రజలకు సైతం సేవలు అందిస్తూ మరింతగా విస్తరింపజే యాలన్నారు. బ్యాంక్ అంటే ఒక నమ్మకమని ఆ నమ్మ కాన్ని ప్రజలకు కలిగిస్తూ లోన్‌ల రూపంలో సేవల్ని విస్త రింపజేయాలన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ భాస్కర్‌రావు మాట్లాడుతూ బ్యాంక్ సేవల్ని మరింతగా విస్తరింపజేస్తామని, ఖాతాదారులకు సరియైన సర్వీస్ ఇస్తూ వారి ఆర్థిక అభివృద్ధిలో తోడ్పాటు అందిస్తామన్నారు. రీజనల్ మేనేజర్ కమలాకర్ మాట్లా డుతూ ఖాతాదారులకు మరిన్ని సేవలు అందించే బాధ్యత సిబ్బంది తీసుకుంటుందని, అనుమానాలు లేకుండా యూనియన్ బ్యాంక్ సేవల్ని పొందాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఏజిఎం శ్రీరామ్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఫ్యాన్‌ల బహుకరణ




**ప్రజాపక్షం/కేసముద్రం:** కేసముద్రం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కేసముద్రం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కరివేదుల క్రిష్టారెడ్డి రూ.20 వేల విలువ గల 8 ఫ్యాన్ లను శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.రాజు సమక్షంలో అంద జేశారు. లక్ష్మి ఐరన్ అండ్ సిమెం ట్స్ యజమాని కళాశాలకు ఫ్యాన్‌లను అందజేయడం పట్ల ప్రిన్సిపాల్ డా.డి.రాజు అభినంద నలు తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకొని దాతలు ముందుకు రావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నతస్థాయికి వెళ్లాలని క్రిష్టారెడ్డి విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలుర గిరిజన సంక్షేమ పాఠశాల వసతి గృహానికి నూతన భవనం నిర్మించాలి



**ప్రజాపక్షం/తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని గిరిజన సంక్షేమ పాఠ శాల వసతి గృహానికి నూతన భవనం నిర్మించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు ఎండి.అమీర్ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్‌ను కోరారు. తొర్రూరు పర్యటనకు వచ్చిన హుస్సేన్ నాయక్‌కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఉన్న బాలుర గిరిజన సంక్షేమ వసతి గృహం శిథిలావస్థకు చేరుకో వడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవే దన వ్యక్తం చేశారు. సంక్షేమ వసతి గృహంలో పలుమార్లు పెచ్చు లూడి పడుతున్నాయని దీంతో విద్యార్థులు భయభ్రాంతులకు గుర వుతున్నారని తెలిపారు. వెంటనే స్పందించి నూతన వసతి గృహ భవనం మంజూరు చేయడం కోసం కృషి చేయాలని హుస్సేన్‌నాయ క్‌ను కోరారు.

# దళారుల దోపిడీ కోసమే సిసిఐ కపాస్ కిసాన్ యాప్

**ప్రజాపక్షం/నర్సంపేట:** రైతులు కష్టపడి పండించిన పంటలకు మద్దతు ధర రాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిబంధనల పేరుతో కుట్ర చేస్తున్నాయని బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కపాస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని పట్టా పుస్తకం కలిగిన రైతులు మాత్రమే పత్తిని అమ్ముకోవాలని అది కూడా కేవలం మూడుసార్లు మాత్రమే అవకాశం ఇస్తామని, అది ఉపయోగించుకొని రైతును బ్లాక్ లిస్టులో పెడతామని చెప్పడం బాధాకరమన్నారు. డౌన్‌లోడ్ చేసుకున్న యాప్ లకు ఫోన్ నెంబరు కనెక్ట్ చేయడం, వచ్చిన ఓటిపి నెంబర్ తో పంట విస్తీర్ణం వివరాలు తెలియజేయడం, ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి రైతులేమైనా ఐటీ ఉద్యోగులా అని ప్రశ్నించారు. కౌలు రైతుల గుర్తింపు ప్రక్రియ చేపట్టకుండానే వ్యవసాయ అధికారుల ద్వారా సర్టిఫికెట్ తీసుకోవాలని చెప్పడం రైతులను వ్యవసాయ అధికారుల చుట్టూ తిప్పడమేనన్నారు. 70 శాతం రైతులు తమ పండించిన పత్తిని ఇప్పటికే ప్రైవేటు మార్కెట్‌లో అమ్ముకోవడం జరిగిందని, సీసీఐ పత్తికొనుగోలు కేంద్రాలను ఇప్పటివరకు గుర్తించలేదని, రైతులకు ఈ యాప్ పట్ల అవగాహన కల్పించకుండానే కొనుగోలు ప్రక్రియ చేస్తామంటూ రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకుండానే నిబంధనల పేరుతో రైతును సిసిఐ కేంద్రాలకు రాకుండా బయటపెడుతున్నాయన్నారు. నిబంధనల పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కటై రైతులకు పత్తికి మద్దతు ధర రాకుండా కుట్ర పన్నుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నల్ల చట్టాలలో భాగ ంగానే సిసిఐ వారి కపాస్ కిసాన్ యాప్‌అని, కపాస్ యాప్ ను తీసుకువచ్చి పత్తి రైతుల నెత్తిన పిడుగు వేసినట్టు ఉందన్నారు. 137 పత్తి కొనుగోలు కేంద్రాలలో భారీ కుంభకోణం చేసిన ప్రభుత్వం దళారులకు దోపిడి దారులకు అడ్డాగా సిసిఐ కేంద్రాలను తయారు చేసిందన్నారు. సిసిఐ పత్తి కొనుగోలులో 3000 కోట్ల కుంభకోణంలో ప్రభుత్వ పెద్దలకు వాటాలు ఉన్నాయని, పత్తి కొనుగోలులో జరిగిన అవినీతి కుంభకోణం పైన ఎలాంటి దర్యాప్తు చేయకుండా కేవలం కిందిస్థాయి ఉద్యోగులు 134 మంది పంచాయితీ కార్యదర్శులను సస్పెండ్ చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు. అధిక వర్షాలతో,, యూరియా, కొరతతో పత్తి దిగుబడి తగ్గింది వచ్చిన కొద్దిపాటి దిగుబడిని నిబంధనల పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి రైతును అరిగోస పెడుతున్నారన్నారు. యూరియా కొరత, అధిక వర్షాలతో 50 శాతం పంట దిగుబడి తగ్గిందన్నారు. రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు పంట నష్టపరిహారం చెల్లించకుండా నిబంధనల పేరుతో రైతును కష్టపెడుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా నిబంధనలను సవరించి పత్తి రైతులకు సులువుగా సిసిఐకి పత్తిని అమ్ముకునే విధంగా ప్రభుత్వం దోహదపడాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థిని కుటుంబానికి ఆర్థికసాయం చేసిన ఉపాధ్యాయులు




**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కొండూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెండ్లి సాత్విక 6వ తరగతి చదువుతుంది. ఇటీవల సాత్విక తల్లి అకస్మాత్తుగా మృతిచెందగా సాత్విక చదువు నిమిత్తం పాఠశాల ఉపాధ్యాయులు రూ. 20 వేలు పోస్టల్ బాండ్ రూపంలో ఆర్థికసాయం విద్యార్థిని తండ్రి కుమారస్వామికి అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, ఉపాధ్యాయులు రాంరెడ్డి, ఆచార్య సత్యనారాయణ, రఘు, శ్యాంసుందర్, వెంకటేశ్వర్లు, నాగరాజు, స్వామి, బోజ్యా, శివ కృష్ణ, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని గణేష్ కుంట తండా గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మునావత్ మూన్య నాయక్ అనారోగ్యంతో మృతిచెందగా వారి మృతదేహానికి శుక్రవారం మాజీ మంత్రి, బిఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎర్రబెల్లి దయాకర్‌రావు నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్ తదితరులు ఉన్నారు.

# డిలర్‌పై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట డివిజన్ ఎసిసి, అంబుజా, సురక్ష సిమెంట్ కంపెనీల డిలర్ సాగర్ ప్రస్తుతం హమాలీ పనిచేయుచున్న కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తున్నారని, తక్షణమే డీలర్ పై చర్యలు తీసుకోవాలనిఏఐఎఫ్టియు (న్యూ ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేశం డిమాండ్ చేశారు. అనంతరం వరంగల్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఆఫ్ వరంగల్ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ ఎసిసి, అంబుజా, సురక్ష సిమెంట్ కంపెనీల డీలర్ శ్రీనివాసు వద్ద నర్సంపేట పట్టణానికి చెందిన మెరుగు జనార్ధన్ హమాలీ పెద్దమనిషి ఆధ్వర్యంలో గల హమాలీ కూటు, గత ఏడు సంవత్సరములుగా హమాలీ పనులు చేస్తున్నారు. గత పది రోజుల క్రితం పై కంపెనీల యాజమాన్యం శ్రీనివాసు డీలర్ ను తొలగించి నూతనంగా వరంగల్ పట్టణానికి చెందిన సాగర్ అనే వ్యక్తికి నర్సంపేట డివిజన్ డీలర్‌షిప్ ఇవ్వడం జరిగింది. సాగర్ డీలర్ షిప్ తీసుకున్న అనంతరం గత ఏడు సంవత్సరములుగా పనిచేయుచున్న బాలాజీ గోదాం లీజును రద్దు చేసుకొని, నూతన గోదాం మహేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలోని తోట కిరణ్ కుమార్ గోదాంను లీజుకు తీసుకున్నారు. ఈనె 22 నుండి మీ పాత హమాలీలు మా వద్ద పనిచేయటానికి వీలు లేదని చెబుతూ, బీహార్ హ మాలి కార్మికుల ద్వారా పనులు చేసుకొనుటకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. గత ఏడు సంవత్సరములుగా పై మూడు సిమెంట్ కంపెనీలలోని నర్సంపేట డీలర్‌షిప్ వద్ద పనిచేయుచున్న 40 మంది హమాలీ కార్మికులకు ఉపాధి లేకుండా పోయి. కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. ఈ హమాలీ కార్మికులు గత కొన్ని సంవత్సరములుగా చేయుచున్న హమాలీ పనులపై హక్కు మాదే కనుక మా పనులు మాకు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టియు (న్యూ) అనుబంధ హమాలీ కార్మిక సంఘం జిల్లా నాయకులు హమాలీ కూట్ పెద్దమనిషి మెరుగు జనార్దన్, ఇప్ప బాబు, కుమార స్వామి, ఐలయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన సాయిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్



**ప్రజాపక్షం/నెక్కొండ:** మండలంలోని సాయిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు పెండ్లి జన్నయ్య, మాజి వార్డుసభ్యుడు ముస్కు కుమారస్వామితో పాటు గ్రామానికి చెందిన పలువురు నాయకులు బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. వీరిని టిపిపిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజీత్‌రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బక్కి అశోక్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజల అభీష్టం ఇప్పుడు కాంగ్రెస్ వైపు తిరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికీ సంక్షేమ పథకాలు అందచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆవుల శ్రీనివాస్, లావుడ్య తిరుమల్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ, కేవీ సుబ్బారెడ్డి, పొలిశెట్టి భానుప్రకాష్, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్‌రెడ్డి, బొమ్మరబోయిన రమేశ్, సాయిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ఓరుగంటి రాములు, శ్రీనివాసరావు, గ్రామ అధ్యక్షుడు బానోతు బిక్ష, పెండ్లి రవి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు టీషర్ట్‌ల పంపిణీ




**ప్రజాపక్షం/ఖానాపూర్:** నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి తనయుడు దొంతి అవియుక్త్ రెడ్డి మండలంలోని బుధరావుపేట మోడల్ స్కూల్ 6వ తరగతి పిల్లలకు టీ షర్ట్స్‌ను యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బుధరావుపేట మోడల్ స్కూల్ అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు పరిటాల కృష్ణవేణి, యువజన కాంగ్రెస్ నర్సంపేట నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పల్స ప్రశాంత్, ఎన్ఎస్‌యూఐ ఖానాపూర్ మండల అధ్యక్షుడు భూక్య అనిల్ రాథోడ్, బుధరావుపేట కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగిడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఎస్‌కే ఖాదర్ పాషా, కార్యదర్శి కోడి శ్రీశైలం, ఎన్ఎస్‌యూఐ ఖానాపూర్ మండల వైస్ ప్రెసిడెంట్ మహేష్, నాయకులు గుడిసె సూరయ్య, యూత్ నాయకులు అక్రమ్, సర్దార్, సాయి, స్కూల్ అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఎగ్ కార్ట్స్ పంపిణీ చేసిన ప్రదీప్ రావు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ నగరంలోని ఓసిటి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు జోనల్ చైర్మన్, ఎన్ఈసిసి వరంగల్ జోన్ నివాసం నందు ఎగ్ కార్ట్స్‌ను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది లబ్ధిదారులకు ఎగ్ కార్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్‌రావు మాట్లాడుతూ నెక్ జాతీయ అధ్యక్షురాలు అనురాధ దేశాయి డ్రీమ్ ప్రాజెక్టు అయినా ఎగ్ కార్ట్స్ స్కీమ్ వలన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తూ అదే విధంగా కోడిగుడ్ల వినియోగం పెంపొందించుటకు ఈ స్కీమ్ ప్రవేశ పెట్టడం జరిగిందని, లబ్ధిదారులందరూ ఈ స్కీమ్‌ను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందుతూ ఇతరులకు మార్గదర్శకం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి వినీత్ రావు, అజ్జి గౌడ్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని జగన్నాథపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు అనంతుల కృష్ణారెడ్డి కూతురు సింధూజ రాకేష్‌రెడ్డి వివాహం తొర్రూరు రామ ఉపేందర్ గార్డెన్స్‌లో జరుగగా వివాహ వేడుకలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, బద్దం వేణుగోపాల్‌రెడ్డి, పోగులగొండ వేణు, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## పోటీల్లో రాణించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**ప్రజాపక్షం/నెక్కొండ:** మండల స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని 9 ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక, జనరల్ నాలెడ్జ్, వక్తృత్వం, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో విద్యార్థులు బహుమతులు సాధించారు. జనరల్ నాలెడ్జ్‌లో ఎంపీపీఎస్ నెక్కొండ విద్యార్థిని శ్రావణి ప్రథమ, వక్తృత్వ విభాగంలో అదే పాఠశాల విద్యార్థినులు మహ్మద్ సనా, వెన్నెల మొదటి, రెండో స్థానంలో నిలిచారు. డ్రాయింగ్‌లో మహ్మద్ సనా, సారిక బహుమతులు దక్కించుకోగా వీరికి ఎంఈఓ భూక్య రవికుమార్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రంగారావు, సెక్రటరీ జాన్‌నాయక్ షీల్డులు, మెమెంటోలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జాన్‌నాయక్, ఏపీసీ ఛైర్మన్ వినోద, ఉపాధ్యాయులు బిక్షపతి, భారతి, మాలతి, కుమార్, భద్రు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఆర్‌డిఒ

**ప్రజాపక్షం/ఖిలావరంగల్:** భద్రకాళి అమ్మవారిని వరంగల్ నూతన రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ టి సుమ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరం మహాదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహుకరించి ప్రసాదాలు అందజేశారు.

# వైద్యులు సమయపాలన పాటించి మెరుగైన వైద్యం అందించాలి

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





ప్రజాపక్షం/మెదక్ : వైద్యులు సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యులకు సూచించారు.శుక్రవారం హవేలీ ఘనపూర్ మండలంలోని సర్దన గ్రామంలో ఉన్న పీహెచ్ సిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్ హాజరు పుస్తకాలను, మందులను పరిశీలించారు. రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వైద్యులందరూ తప్పకుండా సమయపాలన పాటించాలన్నారు. పేదలందరికీ ఉచిత నాణ్యమైన వైద్యం అందాలన్నారు. అందుబాటులో అన్ని రకాల మందులు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నిరుపేద వధువుకు పుస్తె మట్టెల వితరణ

ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండలం బచ్చు రాజు పల్లి గ్రామానికి చెందిన దిన రాణి రాజు గార్ల కుమార్తె రమ్య వివాహం నిశ్చయించుకోగా ఈ సమాచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ కి తెలియజేయగా ఈరోజు వారి వివాహానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై మీనాక్షి మోహన్ నాయక్ సమక్షంలో పుస్తె మట్టెలు అందజేశారు. రాజు, కిషన్, మల్లేశం, సత్యం, రాజ్యం, సురేష్, బాలకృష్ణ, మహిళలు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాలుగు రోజులు మిషన్ భగీరథ నీటికి అంతరాయం



ప్రజాపక్షం/మెదక్ : మెదక్ జిల్లా హావేలీ ఘనపూర్ మండలంలో మూడు నాలుగు రోజులు మిషన్ భగీరథ నీటికి అంతరాయం ఉంటుందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మిషన్ భగీరథ పల్లవి తెలిపారు. హవేలి ఘనపూర్ మండలం జక్కన్నపేట పంపింగ్ స్టేషను ఉమ్మడి మండల మిషన్ భగీరథ డీఇ కె.పల్లవి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, హవేలీ ఘన్‌పూర్ మండలంలోని 32 గ్రామాలకు, అలాగే మెదక్ మండలంలోని 2 గ్రామాలకు జక్కనపేట్ ఐబీఎస్ (ఇంటర్మీడియట్ పంపింగ్ స్టేషన్) నుండి మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా జరుగుతోందని . అయితే, జక్కనపేట్ పంపింగ్ స్టేషన్‌లోని రెండు పంపులు పనిచేయకపోవడంతో, వాటి మరమ్మత్తుల కోసం 3 నుండి 4 రోజులు పంపింగ్ నిలిపివేయడం జరిగింది. మరమ్మత్తు పనులు పూర్తయ్యే వరకు స్థానిక నీటి వనరులను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఆమె వెంట ఎఇ రజిత, మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# విద్యార్థులను కరిచిన ఎలుకలు



ప్రజాపక్షం/నర్సాపూర్: నర్సాపూర్ మండలం నారాయణపూర్ గ్రామ శివారులోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థులను గురువారం రాత్రి 8 మంది విద్యార్థులను ఎలుకలు కరవడం తోగాయాలైన సంఘటన శుక్రవారం కలకలం రేపింది. విద్యార్థినిలు తెలిపిన వివరాల ప్రకారం నారాయణపూర్ గురుకుల హాస్టల్ లో చదువుతున్న నికిత, జ్యోతి, ఉష, గీతాంజలి, సంధ్య, అశ్విత, మరో ఇద్దరు విద్యార్థినిలను ఎలుకలు కరవడంతో పలువురు విద్యార్థులకు గాయాలు కావడంతోపాటు గాయాలు అయ్యాయి. ఈ విషయమై విద్యార్థినిలు ఉపాధ్యాయులకు తెలపడంతో వెంటనే ఉపాధ్యాయులు ఎలుకల దాడిలో గాయపడిన విద్యార్థినిలను. చికిత్స నిమిత్తం నర్సాపూర్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. హాస్టల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థుల భద్రత విషయంలో ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

### పాఠశాల ప్రిన్సిపల్ లలితాదేవి వివరణ

హాస్టల్లో ఎలుకలు కరిచిన ఘటనపై ప్రిన్సిపల్ లలితాదేవిని వివరణ కోరగా విద్యార్థులకు కాళ్లపై నుంచి ఎలుకలు పోయి కరిచిన విషయం వాస్తవమే వెంటనే స్పందించి విద్యార్థులను ఆస్ప హాస్పటల్ కు తరలించి చికిత్స చేయించుకొని రావడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేదని ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు.

# కర్నూలు బస్సు ప్రమాదంలో తల్లి కూతురు సజీవ దహనం

**మెదక్ జిల్లా శివ్వాయిపల్లికి చెందిన ఇద్దరు మృతి**

**మాంసపు ముద్దలుగా మారిన మృతదేహాలు**

**డిఎన్ఏద్వారా గుర్తించే అవకాశం**

**శోకసంద్రంలో కుటుంబ సభ్యులు**

ప్రజాపక్షం/మెదక్ : కర్నూలు బస్ దుర్ఘటనలో మెదక్ జిల్లా శివ్వాయిపల్లికి చెందిన తల్లి కూతురు దుర్మరణం చెందారు. శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో మెదక్ జిల్లా,మెదక్ మండలం శివ్వాయిపల్లి చెందిన మంగ సుధారాణి (43), కుమార్తె మంగ చందన (23) లు సజీవ దహనం అయ్యారు. మెదక్ మండలం శివ్వాయిపల్లికి చెందిన ఆనంద్ కుమార్ గౌడ్ దుబాయ్ లో ఉద్యోగరీత్యా స్థిరపడ్డాడు. ఆనంద్ కుమార్ గౌడ్ కు మెదక్ జిల్లా పాపన్నపేట కు చెందిన సుధారాణికి వివాహం జరిగింది. వీరికి కుమారుడు శ్రీవల్లభ గౌడ్, కుమార్తె చందన (23) ఉన్నారు. కుమారుడు అలహాబాద్ లో విద్యను అభ్యసిస్తున్నాడు. కుమార్తె చందన బెంగుళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూ అక్కడే ఉంటుంది. ఆనంద్ కుమార్ గౌడ్ సుధారాణిలు దుబాయ్ లో ఉంటూ అప్పుడప్పు డు వచ్చి పోతుంటారు. పాపన్నపేటలో ఉన్న తల్లిదండ్రుల ఇంటికి సుధారాణి భర్త పిల్లలతో కలిసి ఇటీవల వచ్చారు. రెండు రోజుల క్రితం ఆనంద్ కుమార్ గౌడ్, వల్లభ గౌడ్ వెళ్లిపోగా గురువారం సాయంత్రం సంధ్యారాణి, చందనలు చింతల్ నుంచి ప్రైవేట్ బస్సులో బెంగళూరు బయలుదేరారు. కూతురు చందనను బెంగుళూరులో దింపివేసి అక్కడ నుంచి దుబాయ్ వెళ్లేందుకు సంధ్యారాణి అన్ని ఏర్పాట్లు చేసుకుంది. కానీ తెల్లవారుజామున అగ్ని రూపంలో వచ్చిన మృత్యువు ఆ ఇద్దరి తల్లి కూతురిని సజీవ దహనం చేసింది. బస్సు ప్రమాదంలో చాలా మందికి పై మృత్యువాత పడగా అందులో మెదక్ మండలం శివ్వాయి పలికి చెందిన తల్లి కూతురు ఉండడంతో ఆ గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. విదేశాల్లో ఉన్న అప్పుడప్పుడు కుటుంబీకులు పలకరించేదుకు వచ్చి వెళ్లే ఆనంద్ కుటుంబం ఇలా ప్రమాదంలో మృతి చెందడంతో పలువురు కన్నీరు పెట్టుకున్నారు. పాపన్నపేటకు చెందిన మాజీ సర్పంచ్ గురుమూర్తి సోదరి సంధ్యారాణి మృతి చెందడంతో ఆ గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బస్సు ప్రమాదంలో అగ్నికి ఆహుతైన తల్లి కూతురు మృతదేహాలు మాంసం ముద్దలుగా మారాయని, మృతదేహాలను డిఎన్ఏ ద్వారా గుర్తించి స్వస్థలం శివ్వాయి పల్లికి తరలించి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబీకులు,గ్రామస్తులు తెలిపారు.



## బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ చెల్లి పెళ్లికి రాజకీయ నాయకుల హాజరు



ప్రజాపక్షం/నిజాంపేట్: మండల పరిధిలోని జడ్చెరువు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ రామావత్ అరుణ్ కుమార్ చెల్లెలు సరిత పెళ్లికి ప్రముఖ రాజకీయ నాయకులు హాజరై వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహన్ నాయక్, బంజా మహేందర్, నజీరుద్దీన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ ఇంచార్జి కాంటారెడ్డి తిరుపతిరెడ్డి, మావురం రాజు, సంఘ్ స్వామి, సుధాకర్ రెడ్డి, వెంకటస్వామి, గోపరి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పార్టీ అధ్యక్షుడికి పరామర్శ



ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాళం శ్రీనివాస్ గౌడ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి శుక్రవారం రోజు శ్రీనివాస్ గౌడ్ ని వారి నివాసంలో పరామర్శించి 10000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాది ఏ చిన్న విషయంలో అయిన ఈ అన్న ఉన్నాడు అని మర్చిపోకండి అని కార్యకర్తలను అన్ని విధాలా కాపాడుకుంటా అని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సంగు స్వామి, మంగ్యా నాయక్, గోపరి నర్సింలు, మావురం రాజు, లచ్చపేట రాములు గౌడ్, సుభాష్ నాయక్, పంపరి నగేష్, సతీష్, భాను, సల్మాన్, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడనా ఉచితంగా హెల్త్ క్యాంపు

ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామపంచాయతీ లో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇట్టి అవకాశాన్ని గ్రామాల ప్రజల సద్వినియం చేసుకోవాలన్నారు. గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలను ఆదుకుంటున్న డాక్టర్ మోహన్ నాయక్ భగవంతుని ఆశీస్సులు ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంజా మహేందర్, నసీరుద్దీన్, మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కొమ్మాట బాబు, వై.వెంకటేశం, కొమ్మట సుధాకర్, సూరా రాములు, రాజు నాయక్, ప్రశాంత్ గౌడ్, వినయ్ గౌడ్, జాల శ్రీకాంత్, కొమ్మాట నాగరాజు, ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన కమిటీ

ప్రజాపక్షం/పాపన్నపేట : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అనేక రకాల ఉద్యమాలకు నాంది పలికిందని ఏబీవీపీ మెదక్ విభాగ్ సంఘటన మంత్రి బోద లక్ష్మణ్ అన్నారు. ఆయన సమక్షంలో శుక్రవారం పాపన్నపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టిన అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యక్షులుగా పి.సంతోష్ కార్యదర్శిగా వినయ్, ఉపాధ్యక్షులుగా విక్రం, యాది లక్ష్మి, వంశీ, సహా కార్యదర్శులుగా బాలరాజ్, శ్రీకాంత్, అశ్విని తదితరులను ఎన్నుకున్నారు.

# హసన్‌పర్తిలో అనాథవృద్ధుల ఆదరణ దినోత్సవం

ప్రజాపక్షం/హసన్ పర్తి : హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం బాలవికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అనాథ వృద్ధుల ఆధరణ దినోత్సవం వేడుకలను ఈరోజు హసన్ పర్తి గ్రామంలోని ఇందిరా కాలనీ మినీ కమిటీ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ తమ్మ జ్యోతి కిరణ్ హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాలవికాస మహిళా ప్రోగ్రాం నుండి హసన్ పర్తి మండలంలోని వివిధ గ్రామాల నుండి, ఎల్కతుర్తి మండలంలోని వివిధ గ్రామాల నుండి కొడుకులు బిడ్డలు లేని అనాథ వృద్ధులను గుర్తించి వారి జీవిత మనగడను గుర్తించి, వారి శ్రేయస్సు కోసం మన బాలవికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఒక్కొక్కరికి 2500 రూపాయల ఖర్చుపెట్టి అనాథ వృద్ధులను ఆదరిస్తున్నది మన బాలవికాస అన్నారు. ఇలా రెండు మండలాలలో నుండి మొత్తం వృద్ధుల సంఖ్య 43 మందికి మొత్తం రూ.10, 750 రూపాయల ఖర్చుతో ఈ ప్రోగ్రాం చేయడం జరిగింది ఈ డబ్బులను మన గ్రామంలో ఉన్న మంచి మనసున్న దాతలను కలిసి ఈ ప్రోగ్రాం గురించి వారికి చెప్పి కొడుకులు బిడ్డలు లేని అనాథ వృద్ధుల పరిస్థితిని వివరించి, వారికి తోచిన విధంగా వారికి ఆర్థిక సహాయం చేయాలని వారిని అడగగా వారు ఇచ్చిన రూపాయలను సేకరించి మనసున్న దాతల సహకారంతో ఈ ప్రోగ్రాంను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది అని చెప్పారు. రెండు మండలాలలో వివిధ గ్రామాల నుండి ఈ అనాథ వృద్ధుల ప్రోగ్రాం కు దాతలుగా మారి ఆర్థిక సహాయం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు ఏ శాంతి, కిరణ్, రవి, పి. మల్లేశం, డాక్టర్లు తేజస్విని, సువర్ణ, బండారి శేఖర్, కృపాకర్, యూనియన్ బ్యాంక్ స్టాఫ్ కుమార్, నరేష్, బాలవికాస మండల కోఆర్డినేటర్స్ రమ, శోభ, పద్మ, రూప, మహేశ్వరి, అనాథ వృద్ధులు, వివిధ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ అమరవీరుల స్మారక వారోత్సవాలు

ప్రజాపక్షం/గోవిందరావుపేట: పసర గ్రామంలో పోలీస్అమరవీరుల స్మారక వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి ఐపిఎస్ ఆదేశాల మేరకు పసర పోలీస్ అధికారులు సిబ్బంది పసర గ్రామ ప్రజలు యువత సమన్వయంతో ఘనంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించబడింది ఈ ర్యాలీ పసర సెంటర్ నుండి తాడ్వాయి రూట్ వైపు వెళ్ళి తిరిగి పసర సెంటర్ వద్దకు కొనసాగింది ప్రతి ఒక్క పోలీస్ సిబ్బంది చేతిలో క్యాండిల్ పట్టుకొని అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ప్రస్తుత తెలంగాణ ప్రశాంత వాతావరణం శాంతి భద్రతలు ఇవన్నీ ఒకప్పటి పోలీసు అమరవీరుల త్యాగ ఫలితమే అన్ని అన్నారు ఈ కార్య క్రమంలో పసర ఎస్ ఐ లు ,కానిస్టేబులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

ప్రజాపక్షం/కాళేశ్వరం : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో కలిసి పోలీసులు మత్తు పదార్థాలపై గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలీసుస్టేషన్ లో విద్యార్థులతో కలిసి ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో నమోదయ్యే వివిధ రకాల కేసులు,సిబ్బంది రోజువారీ విధులు, పోలీస్ స్టేషన్ లో అమలయ్యే ఫంక్షన్ వర్టికల్స్, పిటిషన్ మేనేజ్మెంట్, ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్,డయల్ 100,డ్రగ్స్ నిర్మూలన, సైబర్ నేరాల వంటి అంశాల గురించి ఎస్ఐ తమాశా రెడ్డి,పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం పోలీస్ స్టేషన్ లో ఉన్న పలు



రికార్డుల గురించి వివరించారు. సైబర్ మోసాల బారినపడితే వెంటనే 1930, డయల్ 100కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. పోలీస్ శాఖ కార్యకలాపాలు, నేరాల నియంత్రణ, ప్రజల రక్షణలో పోలీసుల పాత్రపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం ఎస్ఐ తమాషా రెడ్డి,పోలీసు సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎఎన్ఎం పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/జనగామ టౌన్: జిల్లాలోని రఘునాథపల్లి, తరిగొప్పులలో కేజీబీవీ కాంట్రాక్ట్ పోస్టులు ఒక్కో ఏఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయని జిల్లా విద్యాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22 నుండి 26 వర కు దరఖాస్తులను జిల్లా డీఈవో కార్యాలయంలో సమర్పించాలన్నారు. అదే విధంగా జిల్లాలోని ఔట్ సోర్సింగ్ పోస్టులు మోడల్ స్కూల్ టైప్ కేజీబీవీ బచ్చన్నపేట, జనగామ, స్టేషన్ ఘనపురం, కొడకండ్ల, జాఫర్‌గడ్‌లో ఒక్కొక్క ఏఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. దరఖాస్తులను డీఈవో కార్యాలయంలో సమర్పించాలన్నారు.

## బిట్స్ స్కూల్‌ను తక్షణమే మూసివేయాలి

ప్రజాపక్షం/భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న బిట్స్ స్కూల్ ను వెంటనే మూసివేయాలని టిడిపి వరంగల్ పార్లమెంటు ఎంపీ కాంటెస్ట్ అభ్యర్థి ఎస్ పి కే సాగర్,భూపాలపల్లి జిల్లా ఇన్చార్జ్ అందె భాస్కర చారిలు డిమాండ్ చేశారు. పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా మెసేజ్లు పెడుతూ ఇబ్బందులకు గురిచేసిన ఉపాధ్యాయులను శిక్షించాలని స్కూల్ లైసెన్సును తక్షణమే రద్దు చేయాలని కోరుతూ పాఠశాలను ముట్టడించారు. ఈ సందర్భంగా ఎస్పీ కే సాగర్ మాట్లాడుతూ, బిట్స్ పాఠశాలపై పలుమార్లు జిల్లా విద్యాధికారి కి ఫిర్యాదు చేసినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. జిల్లాలో పుట్టగొడుగుల ప్రైవేట్ పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యార్థిని విద్యార్థులతో చెలగాటమాడుతున్నారని ఈ వ్యవహారాన్ని అధికార పార్టీ చూస్తూ మిన్న కుండిపోతుందన్నారు. పాఠశాలలో అర్హతలు లేకున్నా తక్కువ జీతాలతో ఉపాధ్యాయులను రిక్రూట్ చేసుకుని పిల్లల వద్ద అనేక రకాల ఫీజులు గుంజుతూ పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులతో ఆటలాడుతున్నాయన్నారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికా





రులు పాఠశాల పాఠశాల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే విద్యార్థినులకు అసభ్యకర మెసేజ్ పంపిన పిఈటీ టీచర్ ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి రాజ్ పురోహిత గణేష్ , తెలుగు దేశం పార్టీ తెలుగు నాడు విద్యార్థి విభాగం జిల్లా నాయకులు ముఖ్య వంశీ కృష్ణ, తెలుగు యువత నాయకులు, గంధం రాకేష్, మామిడి శ్రీకాంత్,మహమ్మద్ అబ్బు, గంట అనిల్, ఓర్స్ పవన్, దారంగుల నితీష్, ఓర్స్ అరుణ్, దారంగుల జస్వంత్, వల్లపు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పోలీస్‌ల అధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

ప్రజాపక్షం/గోవిందరావుపేట: పసర పోలీస్ స్టేషన్ పరిధిలో అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ పి ఐపిఎస్ ఆదేశాల మేరకు ములుగు డి ఎస్ పి రవీందర్ పసర సిఐ దయాకర్ గారి సూచనల మేరకు విద్యార్థులలో అవగాహన కలిగించేలా డ్రగ్స్ ముప్పు డ్రగ్స్ నివారించడంలో పోలీసు పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది ప్రతి విద్యార్థి తమ విద్యార్థి దశ నుండే మత్తుమాదక ద్రవ్యాలపై అవగాహన కలిగి ఉండాలని పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.

## రఘునాథపల్లిలో తాళం వేసి ఉన్న ఇంట్లో పడ్డ దొంగలు

ప్రజాపక్షం/రఘునాథపల్లి: రఘునాథపల్లిలో గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. మండల కేంద్రంలోని బచ్చు వేణుగోపాల్, మురళీకృష్ణ అనే అన్నదమ్ములు ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌లోని బంధువుల ఇంటికి వెళ్లారు. గురువారం గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న రూ.20వేల నగదుతో పాటు మూడు తులాల వెండి ఆభరణాలను దొంగిలించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన వేణుగోపాల్, మురళీకృష్ణలకు ఇంటితాళం పగులగొట్టి ఉండడంతో దొంగతనం జరిగినట్లు తెలిసింది. ఇదే రోజు రాత్రి మండల కేంద్రంలో ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న పాశం బన్నీకి చెందిన మోటార్ సైకిల్ సైతం చోరీకి గురైంది. బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి నరేష్ తెలిపారు. పోలీసులు పెట్రోలింగ్ సరిగ్గా చేయకపోవడం వల్లనే దొంగలు తెగబడి మండల కేంద్రంలోని నడి ఊళ్లో ఉన్న ఇంట్లో చొరబడుతున్నారని బాహాటంగా స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా పోలసులు పెట్రోలింగ్ ఏర్పాట్లు ముమ్మరం చేసి, సీసీ కెమెరాలు పనిచేసేలా పోలీసులు చర్యలు తీసుకుని దొంగతనాలు అరికట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## వ్యవసాయ మార్కెట్‌లో ఘనంగా దీపావళి లక్ష్మి పూజలు



ప్రజాపక్షం – జనగామ : జనగామ వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం దీపావళి లక్ష్మి పూజలు నిర్వయించారు. వేద పండితులచే లక్ష్మి పూజలు నిర్వయించి మొక్కులు చెల్లించారు. ఆనవాయితీలో భాగంగా లక్ష్మి పూజలు నిర్వయించి ధాన్యం కొనుగోళ్ల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, ఏఎంసి ప్రత్యేక శ్రేణి కార్యదర్శి జీవన్‌కుమార్, ఏఎంసి వైస్ ఛైర్మన్ కొల్లూరి నరసింహులు, డైరెక్టర్లు బానోతు బన్నినాయక్, నామాల శ్రీనివాస్, నాగబండి రవీందర్, తోటకూర రమేష్ యాదవ్, ఎండి భాష్మియా, బంధ కుమార్, పర్శ సిద్దేష్, వ్యాపారులు పజ్జూరి జయహరి, కానుగంటి ముత్తయ్య, మాశెట్టి వెంకన్న, మాశెట్టి అశోక్, బచ్చు రమేష్, గాదె శ్రీనివాస్, యంసాని శ్రీనివాస్, ద్వారక బజాజ్, జనగామ మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, నాయకులు చెంచారపు కరుణాకర్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు చందునాయక్, బీరయ్య, దుడుబాయ్‌లు మదు, హమాలీ యూనియన్ నాయకులు రాజు, వీరస్వామి, సిద్దయ్యతో పాటు రైతులు పాల్గొన్నారు.

## కెజిబివిలలో ఎఎన్ఎం పోస్టులకు దరఖాస్తులు

ప్రజాపక్షం /జనగామ: జనగామ జిల్లాలోని బచ్చన్నపేట, రఘునాథపల్లి, జనగామ, జఫర్‌గడ్, కొడకండ్ల, స్టేషన్‌ఘనపూర్, గల కస్తూరిభా గాంధీ విద్యాలయాల్లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేసేందుకు ఎఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నందున ధరఖాస్తు చేసుకోవాలని, జిల్లా విద్యాశాఖ అధికారి అదనపు కలెక్టర్ పింకేషన్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయనొక ప్రకటన చేస్తూ ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఎఎన్ఎం శిక్షణ సర్టిఫికేట్స్ గల వారు ఈ నెల 26వ తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా దేవరుప్పల, తరిగొప్పుల, నర్మెటలో ఖాళీగా ఉన్న అకౌంటెట్ పోస్టుకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

## సోమన్న ఆలయానికి కొబ్బరి చిప్పల వేలం

ప్రజాపక్షం/పాలకుర్తి: పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో 202526 సంవత్సరం కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు కోసం నిర్వహించిన బహిరంగ వేలం పాట ద్వారా రూ.5,41,116 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో మోహన్‌బాబు తెలిపారు. శుక్రవారం ఆలయ కళ్యాణ మండపంలో సీల్ టెండర్‌కు వేలం పాట నిర్వహించగా జఫర్‌గడ్ మండల కేంద్రానికి చెందిన తాటికాయల ఎల్లయ్య కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు కోసం రూ. 5,41,116 హెచ్చు పాట పాడి హక్కు దక్కించుకున్నారు. కొబ్బరి కాయలు పూజా ద్రవ్యాలు అమ్ముకునే హక్కు (అభిషేకం, వాహన పూజ సామాగ్రి మినహాయించి) తలనీలాలు పోగు చేసుకునేందుకు ఎవరు షెడ్యూల్ చేయకపోవడంతో వాయిదా వేసినట్లు ఈవో తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ భువనగిరి ఇన్స్‌పెక్టర్ నిఖిల్, ఆలయ సూపరింటెండెంట్ వెంకటయ్య, లక్ష్మన్న, ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాల బారిన పడొద్దు: ఎస్ఐ

ప్రజాపక్షం/పాలకుర్తి: యువత మత్తు పదార్థాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్ఐ పవన్‌కుమార్ అన్నారు. మండలంలోని తిరుమలగిరి గ్రామంలో జాగృతి పోలీస్ కళాబృందం, వరంగల్ నగర పోలీస్ కమిషర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు గ్రామంలో పోలీస్ కళాబృందం వారిచే అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడుతూ యువత గంజాయి డ్రగ్స్, మత్తు పదార్థాల బారిన పడొద్దని, గంజాయి అమ్మినా, సేవించినా 87125 84473 నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. జాగృతి పోలీస్ కళాబృందం సామాజిక అంశాలు, సైబర్ క్రైమ్స్, బెట్టింగ్ యాప్స్‌పై నాటిక ప్రదర్శన చేస్తూ 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధి ద్వారా
# ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం కృషి

కార్పోరేటర్ సింధు ఆదర్స్ రెడ్డి

**ప్రజాపక్షం/ రాంచంద్రాపురం :** మహిళలు స్వయం ఉపాది ద్వారా ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం కృషి చేస్తుందని కార్పోరేటర్ సింధు ఆదర్స్ రెడ్డి అన్నారు. అనేక కార్యక్రమాలు చేపడుతుందని ,మహిళలు సద్వి నియోగం చేసుకోవాలని భారత్ నగర్ కార్పోరేటర్ సింధు ఆదర్శ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు రామ చంద్రాపురం డివిజన్ లోని కాకతీయ నగర్‌లో డిజి టల్ మహిళా సంఘం వారు ఏర్పాటు చేసిన సమృద్ధి డిజిటల్ మార్కెటింగ్ కార్యక్రమాన్ని భారతి నగర్ కార్పోరేటర్ సింధు ఆదర్శరెడ్డి ఘనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులతో పరస్పర ం చర్చించిన ఆమె మహిళల చేత తయారైన వివిధ ఉత్ప త్తులను పరిశీలించి వారి కృషి ప్రతిభను అభినందిం చారు. మహిళా సాదికారత దిశగా ఇటువంటి సంఘాలు ముందుకు రావడం ఎంతో ఆనందదాయ కమని సింధు ఆదర్స్‌రెడ్డి తెలిపారు. మహిళలు



స్వయం ఉపాది ద్వారా ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం అందించే పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ మహిళా సంఘం ప్రెసిడెంట్ రామ శ్రీని వాస్, సెక్రటరీ సీతా లక్ష్మి ట్రేజరర్, అనిత ఎం గ్రోత్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వసంతి చందా ట్రైనింగ్ ఆఫీసర్ కట్ట సుజిత బిఆర్ఎస్ మహిళా సర్కిల్ సెక్రటరీ జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆపద్బాంధవుల ఆదుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

ఐలాపూర్ మాణిక్ యాదవ్

**ప్రజాఫక్షం/ పటాన్‌చెరు :** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం ముత్తంగి బిఆర్ఎస్ సమీపంలో జరిగిన కారు ప్రమా దములో సిద్దిపేటకు జిల్లా కు చెందిన వాస్త వ్యులు శంకర్పల్లిలో శుభకార్యానికి వెళ్తుం డగా పటాన్చెరు ఎగ్జిట్ 3 సమీపంలో వారి కారు ఆకస్మాతుగా మండలకు గురైంది. అ ప్పటికే అక్కడుగా వెళ్లున్నా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ వెం టనే స్పందించి కారులో ఉన్నవారిని సురక్షితంగా బయటకు దింపి వెంటనే ఫైర్ ఇంజన్‌కు సమాచారం ఇచ్చి పెద్ద ప్రమా దాన్ని తప్పించారు. ప్రాణపాయం జరగ కుండా వేగంగా చర్యలు తీసుకున్న ఆయ నకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలి

పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్చార్జి ఆదర్శరెడ్డి

**ప్రజాఫక్షం/ రాంచంద్రాపురం :** జుబ్లీహిల్స్ ఉప ఎన్నిక లప్రచార కార్యక్రమంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ పరిధి లోని జమా మసీద్ ప్రాంగణలో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ ఆదర్శరెడ్డి తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి ,డివిజన్ సెక్రటరీ షరీఫ్, మైనార్టీ సోద రులతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్స్ రెడ్డి మాట్లాడుతూ జుబీహిల్స్ నియోజ కర్గం అభివృద్ధికి బలమైన నాయకత్వం అవసరమని ఆ బాద్యతను సమర్థవంతంగా నిర్వర్తించగల నాయకురాలు ,మాగంటి సునీత అని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ నాయకత్వంలో ప్రాంతంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడిన విషయాన్ని గుర్తు చేస్తూ ఆ అభి వృద్ధి కొనసాగింపుకు ప్రజలు మళ్లీ బిఆర్ఎస్ పార్టీకి



మద్దతు ఇవ్వాలని పిలుపు నచ్చారు. అలాగే ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే పార్టీగా బిఆర్ఎస్ ఎప్పటిక ప్పుడు నిలుస్తుందని ,మైనార్టీ సమాజం అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రాదాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. కార్యక్ర మంలో స్థానిక నాయకులు ,కార్యకర్తలు ,మైనార్టీ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమృద్ధి డిజిటల్ మార్కెటింగ్ ప్రారంభం

**ప్రజాఫక్షం/ పటాన్‌చెరు :** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం రామచంద్రాపురం డివిజన్‌లోని కాకతీయ నగర్‌లో డిజిటల్ మహిలా సంఘం ఏర్పాటు చేసిన సమృద్ధి డిజిటల్ మార్కెటింగ్ కార్యక్రమాన్ని భారతి నగర్ కార్పోరే టర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులతో సరస్పరం చర్చించిన ఆమె మహిళల చేత తయారైన వివిధ ఉత్పత్తులను పరిశీలించి వారి కృషి ప్రతిభను అభినందించారు. మహిళా సాదికారత దిశగా ఇటువంటి సంఘాలు ముందుకు రావడం ఎంతో ఆనందదాయకమని సింధు ఆదర్శరెడ్డి అన్నారు. మహిళలు స్వయం ఉపాది ద్వారా ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం అందించే పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ మహిలా



సంఘం ప్రెసిడెంట్ రామ శ్రీనివాస్, సెక్రటరీ ,సీతా లక్ష్మి , ట్రెజరర్, అనిత ఎం, గ్రోత్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వసంత చందా ట్రైనింగ్ ఆఫీసర్ కట్ట సుజిత బిఆర్ఎస్ మహిళా సర్కిల్ సెక్రటరీ జయశ్రీ, తదితరులు కూడా పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి 'షాదీ' ముబారక్ చెక్కుల పంపిణీ

**ప్రజాఫక్షం/కొండాపూర్ :** ఈ రోజు ఉదయం 10 గంటలకు సంగారెడ్డి పోతి రెడ్డి పల్లి చౌరస్తా పిఎస్ఆర్ గార్డెన్‌లో కళ్యాణ ల క్ష్మి ,షాదీ ముబారక్ చెక్కుల పంఫిణి కార్యక్రమం ఉంటుందని కొండా పూర్ తహసీల్దార్ అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగా రెడ్డి శాసన సభ్యులు చింతా ప్రభాకర్ , టీజీ ఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి,ఉన్నత అధి కారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు లబ్దిదారులు సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహాఆవిష్కరణ

**ప్రజాఫక్షం/కొండాపూర్ :** కొండాపూర్ మండలం మల్లెపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సరస్వతి దేవి విగ్ర హాన్ని శుక్రవారం పాఠశాల ఆవరణలో ఆవిష్కరించారు. విగ్రహ దాత మల్లేపల్లి వాస్తవ్యులు అయిల్ రెడ్డి గారి నాగరాణి నర సింహారెడ్డి పాల్గొని సరస్వతి దేవి విగ్రహాన్ని వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు.

## గౌండ్ల వెంకగౌడ్ కుటుంబానికి బిఆర్ఎస్ అండ

**ప్రజాఫక్షం/ సంగారెడ్డి :** సదాశివపేట మండలం ఏటిగ డ్డ సంఘం గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గౌండ్ల వెంకగౌడ్ మరణించడంతో సంగారెడ్డి ఎమ్మెల్యే చిం తా ప్రభాకర్ తనయుడు పార్టీ రాష్ట్ర నాయకులు చింతా సా యినాథ్ వెంకాగౌడ్ బౌతిక కాయానికి పూల మాల వేసి ని వాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూ తిని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అం డగా ఉంటుందని చింతా సాయినాథ్ తన ప్రగాఢ సాను భూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మం డల అద్యక్షులు పెద్దగొల్ల అంజనేయులు ,ప్రధాన కార్య దర్శి అరిపోద్దీన్, మాజీ ఎంపిటిసి లు సత్యనారాయణ ,సంతోష్ గౌడ్, మాజీ సర్పంచులు ,అమరేందర్ రెడ్డి, నల్లోల కుమార్, నరేష్ గౌడ్ ,సలావుద్దీన్, గ్రామ నాయకు లు శంభు ప్రసాద్, ఉస్మాన్ ,మన్సూర్ ,గోపాల్ మండల పార్టీ నాయకులు పాల్గొని కుటుంబాన్ని ఓదార్చారు.



## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండల మాజీ ఎంపీపీ, బస్వ సావిత్రి మల్లేష్ కూతురు వివాహ నిశ్చితార్థ మహోత్సవ కార్యక్రమం శుక్ర వారం మండలంలోని సీతారాంపురంలోని ఎంఎన్ఆర్ గార్డెన్‌లో జరు గగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వేడుకలలో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, బబ్బూరి శ్రీకాం త్‌గౌడ్, గాంధీ నాయక్, మండల పార్టి అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, కార్యదర్శి రవి, సుందర్, సోమయ్య, ప్రవీణ్, జిల్లా, మండల, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.3లక్షల ఎల్‌ఒసి అందజేసిన కాంగ్రెస్ నాయకులు కిరణ్‌కుమార్



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** మండలంలోని శామీర్‌పేట గ్రామానికి చెందిన బనుక బాలరాజు ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతుండగా స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన మంత్రి రూ.3లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయిం చారు. ఆ ఎల్‌వోసి మంజూరు పత్రాన్ని కిరణ్‌కుమార్ బాధిత కుటుం బానికి అందజేశారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులు కిరణ్‌కు మార్‌కు, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మహేందర్, కాంగ్రెస్ నాయకులు నర్సింగ రావు, పీఏసీఎస్ డైరక్టర్ రాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్

**కేసముద్రం/ ప్రజాపక్షం:** కేసముద్రం మండలం మహమూద్‌పట్నం శివారులోని కస్తూర్బా బాలికల పాఠశాలను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ శుక్రవారం సందర్శించారు. పాఠ శాల లోని సమస్యలను ఎస్ఓ సోమలక్ష్మిని అడిగి తెలుసుకుని, పరిస రాలను పరిశీలించారు. అలాగే విద్యార్థుల హాస్టల్ గదులు, తరగతి గదులు, వంటగదులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందజేయాలని ఎస్ఓకు సూచించారు. అలాగే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్‌తో ఫోన్ ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ వివేక్, ఎంపిడీఓ క్రాంతి, బిజెపి నాయకులు ఉప్పునూతుల రమేష్, పొదిల నర్సింహ రెడ్డి, సింగంశెట్టి మధు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** హైదరాబాద్ నుండి బెంగళూరుకు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో జరిగిన ఘోర అగ్నిప్రమాదం పట్ల వర్ధన్న పేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో 20 మంది ప్రయాణికులు సజీవ దహనమై ప్రాణాలు కోల్పోవడం ఎంతో హృదయవిదారకమని పేర్కొన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటుందని కూడా ఎమ్మెల్యే తెలి పారు. ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పర్యవేక్షణ చేస్తూ, సంబంధిత అధికారులు అవసరమైన సహాయక చర్యలను ఎప్పటిక ప్పుడు సమీక్షిస్తున్నారని ఎమ్మెల్యే నాగరాజు వెల్లడించారు.

